www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | సోమవారం 31, ఆగస్టు, 2026



2 లో..

## పశువుల అక్రమ రవాణాకు

# అడ్డుకట్ట ఎక్కడ..?

రాత్రివేళల్లో రెచ్చిపోతున్న అక్రమ రవాణా.. అధికారుల నిఘా ఏది?

చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులపై నిఘా పెంచాల్సిందే..

నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించొద్దు?

చర్ల, ఆగస్టు 30 (భద్రాద్రి న్యూస్) : పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉందా..? అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన నిఘా పెట్టాల్సిన చోట అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..? రహదారులపై అనుమానాస్పదంగా పశువులను తరలించే వాహనాల కదలికలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా.. కొన్ని ప్రాంతాల్లో నిఘా నామమాత్రంగా మారిందన్న విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. పశువుల రవాణాకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ అక్రమంగా తరలింపులు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు ఉన్నాయా..? రవాణా నిబంధనలు పాటిస్తున్నారా..? పశువులను నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నారా..? అనే అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

## హంగూ ఆర్భాటాలకు దూరం..

## కూలీల గుండెల్లో చోటు సంపాదించిన భట్టి



5లో

హంగూ ఆర్భాటాలకు దూరం.. కూలీల గుండెల్లో చోటు సంపాదించిన భట్టి

రాయన్నపేట శివార్లలో మహిళా కూలీలతో ఆత్మీయ ముచ్చట

సంక్షేమ పథకాల అమలుపై నేరుగా ఆరా..

ప్రభుత్వంపై శ్రమజీవుల హర్షం

## కార్మిక గళం.. గిరిజన భరోసా సారయ్య



2లో

**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ ఆగస్టు 30,**
కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి గ్యానం సారయ్య అని, ఆయన ఆశయ సాధన కోసం కార్మికులు, కర్షకులు, గిరిజన, గిరిజనేతర సమస్యలపై పోరాటాలు చేయడమే సారయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. నాగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను అధ్యక్షతన గ్యానం సారయ్య 5వ వర్ధంతి సభ నిర్వహించారు.

గిరిజన గూడాల నుండి కార్మిక వాడల వరకు హక్కుల కోసం పోరాడిన యోధుడు సారయ్య.- రాష్ట్ర కార్యదర్శి జి నాగయ్య

పదవుల కోసం కాదు.. పేదల కోసం జీవితం అంకితం చేసిన నిస్వార్థ నేత.

# పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట ఎక్కడ..?

**మొదటి పేజీ తరువాయి**

### అధికారుల నిఘా ఎక్కడ..?

ప్రధాన రహదారులు, అనుమానాస్పద మార్గాలు, సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. కానీ అక్రమ రవాణాపై ఫిర్యాదులు, ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కనిపించే చర్యలు ఏమిటన్న ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతోంది.
అధికారులు కేవలం అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకోకుండా.. నిరంతర నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనుమానాస్పద వాహనాలను ఆపి పత్రాలను పరిశీలించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వాహనాలను సీజ్ చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా అవసరం

పగటి వేళల్లోనే కాకుండా ముఖ్యంగా రాత్రి సమయంలో పశువుల రవాణాపై పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు పెంచడంతో పాటు అనుమానాస్పద వాహనాల కదలికలను పరిశీలించేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
అక్రమ రవాణా వెనుక ఎవరున్నారు..? ఎక్కడి నుంచి పశువులను తరలిస్తున్నారు..? ఎక్కడికి తీసుకెళ్తున్నారు..? రవాణాకు అవసరమైన అనుమతులు ఉన్నాయా..? నిబంధనలు పాటిస్తున్నారా..? అనే అంశాలపై సమగ్రంగా విచారణ జరపాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

### మామూళ్ల ఆరోపణలకు తావివ్వొద్దు

అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాల్సిన వ్యవస్థలో ఎక్కడైనా నిర్లక్ష్యం, అలసత్వం లేదా కుమ్మక్కు ఉందనే అనుమానాలకు తావు లేకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి. అక్రమాలకు ఎవరైనా సహకరిస్తున్నట్లు ఆధారాలు లభిస్తే వారి స్థాయి ఏదైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. 'మామూళ్ల వ్యవహారం' అంటూ ప్రజల్లో అనుమానాలు కలిగే పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు తమ పనితీరును స్పష్టంగా చూపించాలని కోరుతున్నారు. అక్రమ రవాణాదారులకు అండగా నిలిచే వారెవరైనా ఉంటే వారిని గుర్తించి బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

### చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

పశువుల రవాణాకు సంబంధించి చట్టబద్ధమైన అనుమతులు, పత్రాలు, రవాణా నిబంధనలను అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలి. నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
అధికారులు ఇకనైనా క్షేత్రస్థాయిలో నిఘాను ముమ్మరం చేసి.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రకటనలు కాదు.. ఫలితాలు కావాలి. తనిఖీలు కాదు.. నిరంతర నిఘా కావాలి. అక్రమాలకు అండ కాదు.. చట్టపరమైన చర్యలు కావాలి. పశువుల అక్రమ రవాణాపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా అక్రమ రవాణాకు చెక్ పెట్టి.. చట్టం ముందు ఎవరూ అతీతులు కాదని నిరూపించాల్సిన బాధ్యత అధికారులదేనని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టిన కారు

**ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకోవడంతో ఇద్దరు సురక్షితం..**
**ముగ్గురికి స్వల్ప గాయాలు**






**వాజేడు భద్రాద్రిన్యూస్ :** హైదరాబాద్ నుంచి వాజేడు వెళ్లి తిరిగి వస్తున్న కారు చల్పాయి 163వ జాతీయ రహదారి పరిధిలో ప్రమాదానికి గురైంది. రహదారి పక్కన ఉన్న వైన్ షాప్ సమీపంలో ట్రాక్టర్‌ను కారు ఢీకొనడంతో అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ప్రమాద సమయంలో కారు ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిలో పవన్, కాగేష్, సాయి ఉన్నట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. దీంతో 108 పైలెట్ రాజేష్, ఈఎంటీ యుగేందర్ సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎయిర్‌బ్యాగ్స్ సకాలంలో తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

# జీవో-3 స్థానంలో కొత్త జీవో తేవాలి

**గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**
**సెప్టెంబర్ 1, 2న 48 గంటల రిలే నిరాహార దీక్షలు**
**గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొంది లీల ప్రసాద్**



**చర్ల, ఆగస్టు 30 (భద్రాద్రి న్యూస్)**
పెద్దమిడిసిలేరు గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు బీరబోయిన శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొంది లీల ప్రసాద్ మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఉద్యమాలకు ఆదివాసీ యువతీ యువకులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నిర్వహించనున్న 48 గంటల రిలే నిరాహార దీక్షల్లో ఆదివాసీ యువతీ యువకులు, నిరుద్యోగులు పాల్గొనాలని కోరారు. గిరిజనులకు న్యాయం జరిగేలా జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీవోను తీసుకువచ్చి, దానికి రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేసి గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు కింద దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని ప్రభుత్వ భూములకు ఎల్‌టీఆర్ 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు లక్షల రూపాయల నష్టపరిహారం అందిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని లీల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.
అనంతరం సంఘ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నిర్వహించనున్న 48 గంటల రిలే నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఐఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇర్ప అంజిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కాయం శ్రీనివాస్, బీరబోయిన జగపతి, బెండబోయిన కౌశిక్, కుర్సం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక గళం.. గిరిజన భరోసా సారయ్య



**మొదటి పేజీ తరువాయి**

తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం జి. నాగయ్య మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గం వెంకటాపురం మండలంలో సీపీఐ(ఎం) పార్టీ ఎదుగుదలకు దశాబ్దాలుగా గ్యానం సారయ్య పోరాడారని గుర్తు చేశారు. తన నివాస గృహాన్నే పార్టీ కార్యాలయంగా మార్చుకున్నారని తెలిపారు. ఎక్కడ పేదల సమస్య వచ్చినా వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి సారయ్య అన్నారు. పార్టీ కార్యకర్తగా చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ పలు పోరాటాలకు నాయకత్వం వహించారని, పదవుల కోసం ఎప్పుడూ ఆశించలేదని పేర్కొన్నారు. భూమి కోసం, పేదల గూడు కోసం పలు పోరాటాలకు నాయకత్వం వహించిన సారయ్యకు సొంతంగా ఇంటి స్థలం కూడా లేదని గుర్తు చేశారు. నిస్వార్థానికి నిలువెత్తు సాక్ష్యం సారయ్య అని అన్నారు. మండలంలో పార్టీని బలోపేతం చేయడమే గ్యానం సారయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి బి. రెడ్డి సాంబశివ, నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు, చారి, కొప్పుల రఘుపతి, జజ్జిరి దామోదర్, దేవయ్య, బచ్చల కృష్ణబాబు, యశోద, నాయకులు గుర్రం పుల్లారావు, సర్పంచ్ కొరసా నరసింహారావు, పత్రిక రాంబాబు, పండా శీను, కాపుల వెంకటేశ్వర్లు, రౌతు నరసింహారావు, సోలం రంగయ్య, హరిక కృష్ణ, తోట నాగేశ్వరరావు, కంతం సత్యం, బోగట సాంబి, కోగిల మాణిక్యం, మేడం నరేష్, కురుసం మల్లయ్య, గుండమల్ల ప్రసాదు, మజ్జు సుహాసిని, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితునికి చల్లా తిరుమలరావు పరామర్శ



**కామేపల్లి,ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్):–**
ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జానీ పాషా కుటుంబాన్ని ముచ్చెర్ల గ్రామానికి చెందిన చల్లా తిరుమలరావు ఆదివారం పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసానిస్తూ, అత్యవసర సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో తోటివారికి సాయపడటమే నిజమైన మానవత్వమని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాడేపల్లి నరసయ్య రేగల్లా రాము దాసరి శ్రీను కోల వెంకటేశ్వర్లు షేక్ శముషుందన్ పాయల వెంకటేశ్వర్లు షేక్ ఖాజా వరికోలు సైదులు. తదితరులు పాల్గొన్నారు

భద్రాద్రి న్యూస్
సోమవారం 31, ఆగస్టు, 2026

# కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలి





**భద్రాద్రి న్యూస్ అశ్వరావుపేట**

అశ్వారావుపేట మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ మీూా, దీ=ూ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గారు పర్యటించారు. ఈ పర్యటనలో పలువురిని పరామర్శించారు అలాగే నాయకులతో కలిసి రేపు సెప్టెంబర్ 2నుంచి జరగబోయే నిరసన కార్యక్రమాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. గాండ్లగూడెం(గ్రామం)లో దీ=ూ మహిళా నాయకురాలు మల్లోత్ చంద్రకళ గారు ఇటీవలే ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని పరామర్శించారు. గుమ్మడివల్లి(గ్రామం)లో షేక్ నాజర్ గారి సతీమణి అలీంబి గారు మరియు సాయిల సత్యనారాయణ గారి శ్రీమతి సాయిల జయ లక్ష్మి గారు కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని పరామర్శించారు. బచ్చువారిగూడెం(గ్రామం)లో మాజీ సర్పంచ్ జెట్టి చిన్నబ్బి గారి సతీమణి జెట్టి రాములమ్మ గారు ఇటీవలే స్వర్గస్థులు అవ్వడంతో వారి చిత్రపటానికి నివాళులర్పించారు. నారాయణపురం(గ్రామం)లో మాజీ ౹ాుజ చిన్నంశెట్టి వరలక్ష్మి(వెంకట నరసింహం) గారి డ్రైవర్ కి రోడ్డు ప్రమాదం జరిగి కాలు ఫ్రాక్షర్ అవ్వగా చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని పరామర్శించారు అనంతరం చాట్రాతి సత్యనారాయణ గారు బ్రెయిన్ స్టార్క్ తో బాధ పడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని పరామర్శించారు. నులకాని శ్రీను గారి మాతృమూర్తి ఇటీవలే స్వర్గస్థులు అవ్వడంతో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. (పలు గ్రామాల్లో దీ=ూ నాయకులతో ఆత్మీయంగా మాట్లాడుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 2నుంచి జరగబోయే నిరసన కార్యక్రమంలో ప్రతి ఒకరు చురుగ్గా పాల్గొని కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయాలని. బాకీ కార్డులు ప్రతి ఒక ఇంటికి చేరే విధంగా గ్రామ స్థాయిలో అందరూ కష్టపడాలని. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ గారిని ముఖ్యమంత్రి చేసుకోవడమే అందరి లక్ష్యంగా ముందుకుసాగాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ౹ాుజ జూపల్లి రమణారావు గారు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి గారు, మోహన్ రెడ్డి గారు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు సంక ప్రసాద్ గారు, చిన్నంశెట్టి వెంకట నరసింహం గారు, చందా లక్ష్మీ నర్సయ్య గారు, మాజీ సర్పంచ్ తొండం నాగేశ్వరరావు గారు, చందా కుమార స్వామి గారు, కౌలురి నరేష్ గారు, కాటూరి నాగు గారు, మాదాల రమణయ్య గారు, జక్కుల సందీప్ గారు, జక్కుల దుర్గయ్య గారు, నారం అనురాధ గారు, తాటి అనురాధ గారు, గొంది కనకమ్మ గారు, శ్రీను గారు, కోటి గారు, తోడెం నాగేశ్వరరావు గారు, కోట సోమయ్య గారు, చంద్ర మోహన్ రావు గారు, చందా చిన్న రామారావు గారు, నాగమ్మ గారు, చీమడబోయిన వెంకటేశ్వరరావు గారు, చీమడబోయిన శ్రీనివాస్ రావు గారు, సాయిల వీరబాబు గారు, షేక్ అమీర్ గారు, నాక్కబోయిన సుధాకర్ గారు, జెట్టి రాజేష్(బన్ను) గారు, షేక్ షాలీమా గారు, సాయిల బాబు గారు, ౹ాఖ ఎల్లయ్య గారు, దుర్గా రావు గారు, దేరంగుల వెంకయ్య గారు, సాయిల మోహన్ రావు గారు, ప్రేమ కుమార్ గారు, కృష్ణ రెడ్డి గారు, వడ్లను కోటేశ్వరరావు గారు, కూరెళ్ళ శ్రీను గారు, జక్కుల సందీప్ గారు, తురక నాగు గారు, నక్కనబోయిన బాబు గారు, సాయిల కృష్ణార్జున గారు, వల్లేపు రాంక్ గారు, మాలోత్ నవీన్ నాయక్ గారు, మాలోత్ భగవాన్ గారు, మాలోత్ కమల కుమారి గారు, మాలోత్ సురేష్ గారు, భుక్య ఉమా గారు, భుక్య రాము గారు తదితరులు ఉన్నారు.

## ఆదివాసి బిడ్డ శిరీష కుటుంబానికి న్యాయం చెయ్యాలి

**నిజాలను బయటకు తీసుకురావాలి... బాధ్యులెవరో తేల్చి చట్టప్రకారం అత్యంత కఠినంగా శిక్షించాలి**
**మహిళల భద్రతపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి**
**బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలి – మాజీ ఎమ్మెల్యే మెచ్చా**




**భద్రాద్రి న్యూస్ అశ్వరావుపేట**

ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లిన అశ్వారావుపేట (నియోజకవర్గం), ములకలపల్లి మండలానికి చెందిన ఆదివాసి బిడ్డ ఉకే శిరీష కుటుంబానికి జరిగిన విషాదం అత్యంత హృదయ విదారకమని, ఈ ఘటనపై ఎలాంటి సందేహాలకు తావులేకుండా సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరిపి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ మీూా , దీ=ూ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గారు డిమాండ్ చేశారు. బ్రతుకుదెరువు కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఒక ఆడబిడ్డ సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుతుందనే నమ్మకం కుటుంబాలకు ఉండాలి. కానీ నేడు మహిళల భద్రతపై కుటుంబాలు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోంది? ప్రభుత్వం దీనిపై సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి యువతి శిరీష హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనపై అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని మెచ్చా నాగేశ్వరరావు కోరారు. నిజాలను కప్పిపుచ్చే ప్రయత్నాలకు తావుండకూడదు. ఈ ఘటనలో బాధ్యులు ఎవరైనా సరే చట్టం ముందు నిలబెట్టి అత్యంత కఠినంగా శిక్షించాలి అని ఆయన డిమాండ్ చేశారు. శిరీష కుటుంబం కన్నీళ్లకు సమాధానం కావాలి... వారి ప్రశ్నలకు న్యాయం జరగాలి... నిజం బయటకు రావాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము మౌనంగా ఉండం. వారి కుటుంబానికి అండగా నిలబడి న్యాయం కోసం పోరాడుతాం అని మెచ్చా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగాలు మరియు విద్య కోసం నగరాలకు వెళ్లే యువతులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని పోలీస్ శాఖ వారిని కోరారు.

## జిల్లా స్థాయిలో త్రివేణి విద్యార్థిత్రయం ప్రతిభ

**వ్యాసం.. వాగ్దాటి.. విజయం..**






**ఖమ్మం ప్రతినిధి, ఆగష్టు 30 (భద్రాద్రిన్యూస్) :**

జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్.ఐ.ఓ కార్యాలయంలో నిర్వహించిన పోటీల్లో త్రివేణి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వక్తృత్వ పోటీలో డి. హరి చరణ్ ద్వితీయ స్థానం సాధించి రూ. 1,500 నగదు బహుమతి అందుకున్నారు. వ్యాస రచన పోటీలో సోనాక్షి తృతీయ స్థానంలో నిలిచి రూ. 1,000 నగదు బహుమతి పొందారు. మరో విద్యార్థిని సారా వక్తృత్వ పోటీలో ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతి అందుకున్నారు. విద్యార్థుల విజయంపై పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు సృజనాత్మక, భాషా నైపుణ్యాలను పెంపొందించుకునేలా విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇటువంటి విజయాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజేతలను సి. ఆర్. ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇన్‌చార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## కొండపల్లి క్రాంతి కుమార్‌కు ఉత్తమ రిఫరీ అవార్డు

**కోదాడ,ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్):**

కోదాడకు చెందిన మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్‌కు ప్రతిష్టాత్మక “ఉత్తమ రిఫరీ అవార్డు” లభించింది. విజయవాడ గాంధీనగర్‌లోని కొవ్వుట కళావేదికలో ఆదివారం ఘనంగా నిర్వహించిన 7వ ఎ ఎస్ ఎమ్ ఎ యూనివర్సరీ రిఫరీ ట్రైనింగ్ క్యాంప్‌లో ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 9వ డాన్ కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా కొండపల్లి క్రాంతి కుమార్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. కొవ్వుట కళావేదిక వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో, కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ రంగాల్లో కోదాడకు చెందిన క్రాంతి కుమార్ అందిస్తున్న విశిష్ట సేవలు, రిఫరీగా చూపుతున్న అద్భుత నైపుణ్యం, క్రీడాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డును అందజేశారు. తన ప్రతిభతో కోదాడ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన మాస్టర్ క్రాంతి కుమార్‌ను కొవ్వుట కళావేదిక వద్ద పలువురు ప్రముఖులు, క్రీడాభిమానులు ఘనంగా అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించి, మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.



# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా









**బకాయిలు, డీఏలు త్వరగా అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే జారే**

**చంద్రుగొండ/జూలూరుపాడు (భద్రాద్రి న్యూస్)ప్రతినిధి:**
విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, డీఏలను త్వరితగతిన అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు జీతాల కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.

తాను గతంలో ఉపాధ్యాయుడిగా, పీడీగా పనిచేసినందున ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారి సాధకబాధకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తున్నానని తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణంలో గురుతర బాధ్యతను చేపట్టి, భవన నిర్మాణానికి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించడంతో పాటు విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు సంఘాల అధ్యక్షుడు కాళ్లూరి సుధాకర్‌రావు, పద్మావతి దంపతులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణను జిల్లా అధ్యక్షుడు వెస్లీ, సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు బి. కేశవరావు, కేసీఎస్ చౌదరి, జి. రాజేందర్, అజయ్‌కుమార్, స్వామిదాస్, శేషగిరిరావు, జి. వెంకటేశ్వర్లు, ఫ్రవ రాములు, ఎన్. నరసయ్య, ఆర్. వెంకటేశ్వరరావు, ఆనంద్‌కుమార్, ప్రసాద్‌రావు, సూర్యనారాయణ, నారాయణ, ఎం.ఎం. చారి, పులి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం

**ఇండ్ల స్థలాలు, సంక్షేమం కోసం పోరాటం**
**అక్టోబర్ లో పోరాట కార్యాచరణ**
**సెప్టెంబర్ లో సభలు, సమావేశాలు**
**ఐజెయు సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్**




**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 30( భద్రాద్రిన్యూస్) :**
జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జర్నలిస్టులను సమీకరించి పోరుబాట పడతామని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ హెచ్చరించారు. జర్నలిస్టులు ఎప్పుడు అడిగిన ప్రభుత్వం కాదనడం లేదని కానీ పని కూడా పూర్తి చేయడం లేదని ఖమ్మంలో ప్రభుత్వం కేటాయించిన స్థలం ఉండి అర్హులైన జర్నలిస్టుల జాబితా అధికారుల వద్ద ఉన్నా కూడా -నిర్ణయం తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) నగర కమిటీ సమావేశం ఆదివారం -స్థానిక మాంగళ్య ఫంక్షన్ హాల్లో జరిగింది. నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేణుగోపాల్ -మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట చరిత్ర ఐజెయు సొంత మని పూర్వపు ఆంధ్రప్రదేశ్లో లో కానీ ఇప్పటి తెలంగాణలో కానీ జర్నలిస్టులకు -అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం ఐజెయు పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. హెల్త్ కార్డుల విషయంలో ఎన్నికల సందర్భంగా హామీ -ఇచ్చారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు వైద్యం అందే ఏర్పాటు చేస్తామన్న హామీని ప్రస్తుత ప్రభుత్వం -నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది జర్నలిస్టులు అనారోగ్య కారణాలతో చనిపోయారని ఇప్పటికైనా -అనారోగ్యం బారీన పడిన జర్నలిస్టులను ఆదుకునేందుకు హెల్త్ కార్డులను తక్షణం జర్నలిస్టులకు అందించాలన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ స్కీంను అమలు చేస్తున్నారని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఐజెయు డిమాండ్ చేస్తుందన్నారు. ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య రెండు దశాబ్దాలుగా పెండింగ్లో లో ఉందని ఐజెయు పోరాట -ఫలితంగా 23 ఎకరాల స్థలాన్ని సొసైటీకి ఇస్తూ గత క్యాబినెట్ తీర్మానం చేసిందని దానిని జర్నలిస్టులకు అందించేందుకు సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. ఐజెయు మంత్రుల హామీ మేరకు కొంత సమయం ఇచ్చామని మరింత తాత్సరం చేస్తే పోరాట బాట పడతామన్నారు. సెప్టెంబర్ మాసంలో అన్ని నియోజక వర్గాల సమావేశాలను పూర్తి చేసుకుని అక్టోబర్ లో ప్రభుత్వ తీరును బట్టి పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని వేణుగోపాల్ తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాల సాధన పూర్తి భద్రత లక్ష్యంగా ఐజెయు పని చేస్తుందన్నారు. ఈ -సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి -మహేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, నాయకులు మాధవరావు, వివిధ పత్రికల బ్యూరోలు ఎస్ కె మోహినుద్దీన్, సత్యనారాయణ, నగర కమిటీ -సభ్యులు, వివిధ చానెళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యా నిధి రత్నావతికి అక్షర నీరాజనం

**36 ఏళ్ల సేవల అనంతరం టీచర్ రత్నావతికి ఘన సన్మానం.**
**పాత్రాపురం పాఠశాలలో అంగరంగ వైభవంగా అభినందన సభ.**



**వెంకటాపురం, భద్రాద్రి న్యూస్ ఆగస్టు 30:**
ప్రభుత్వ విద్యారంగంలో సుదీర్ఘకాలం సేవలందించిన టీచర్ కర్రి రత్నావతి సేవలు మరువలేనివని సన్మాన సభలో వక్తలు కొనియాడారు. పాత్రాపురం పాఠశాలలో ఆంగ్ల టీచర్ గా, హెచ్ ఎం గా, ఆశ్రమ, గురుకుల, కస్తూరిబా పాఠశాలల్లో విధులు నిర్వహించిన ఆమె సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వీజూ సత్యనారాయణ, గ్రాజూ చైర్మన్ చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ హుస్సేన్, చిడెం శివ, రమేష్, సుందర్ రావు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి భాదితునికి నైనిష ఫౌండేషన్ ఆర్థిక సాయం

**భద్రాద్రి న్యూస్ మణుగూరు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, మణుగూరు మండలంలోని శేషగిరి నగర్ కి చెందిన ,బాసిక సంతోష్ తండ్రి కొమ్మలు, అనే వ్యక్తి క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్నారు అతనిపరిస్థితి చాలా దీనస్థితిలో ఉంది.తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో , దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోంది. బాసిక సంతోష్ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం..

అతని దయనీయ పరిస్థితిని తెలుసుకున్న నైనిష ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి, బాసిక సంతోష్ కి రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా నైనిష ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ సంస్థ అండగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫౌండర్ మట్టపల్లి సాగర్ యాదవ్, జర్నలిస్ట్ పోదిల వీరబాబు, అడ్వకేట్ ఈర్ల రాము, జర్నలిస్ట్ మిట్టపల్లి గోపి, ఉప్పాడి అనిత మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం

**ముఖ్యఅతిథి ఖమ్మం నగర మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ**



**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 30 (భద్రాద్రిన్యూస్) :-**
వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ పాల్గొని మాట్లాడారు . ప్రజలలో చాలామందికి నేత్రదానంపై అపోహాలు ఉన్నాయని దీనిపై అవగాహన లేదని సోషల్ మీడియాలో మరియు మీడియా ద్వారా ప్రచారింపజేసి అవగాహన తీసుకురావాలని కోరారు . ఒక దాత ఇద్దరుకు దృష్టిని దానం చేయవచ్చు అని అన్నారు . కళ్ళు మన శరీరంలో అత్యంత విలువైన భాగం కాబట్టి వాటిని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని తదనంతరం నేత్రదానం చేయాలని సూచించారు . ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ కిషన్ , డాక్టర్ శివరాం , డాక్టర్ సృజన్ మాట్లాడుతూ వయస్సు , లింగ భేదం లేకుండా ఎవరైనా నేత్రదానం చేయవచ్చు . కళ్ళద్దాలు ధరించేవారు , మధుమేహం , అధిక రక్తపోటు మొదలైన సమస్యలతో బాధపడేవారు , కంటిశుక్లం శస్త్రచికిత్స చేయించుకున్నవారు కూడా కళ్ళను దానం చేయవచ్చు . ఎయిడ్స్ (ఎ×ఎ) , రేబిస్ , హెపటైటిస్ బి/సి , సెప్సిస్ లేదా కొన్ని రకాల క్యాన్సర్లు ఉన్నవారు నేత్రదానం చేయడానికి అనర్హులు . మరణించిన తర్వాత 4 నుండి 6 గంటల లోపు కళ్ళను సేకరించాల్సి ఉంటుందని కావున వ్యక్తి మరణించిన వెంటనే స్థానిక ఐ బ్యాంకుకు సమాచారం అందించాలని కోరారు . నేత్రదానం ప్రాముఖ్యత చాలామందికి తెలవదని అన్నారు . కళ్ళు తొలగించడం వల్ల ముఖం వికృతంగా మారదు . లక్షలాది మంది భారతీయులు కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్నారు . సేకరించిన కళ్ళు ద్వారా అంధత్వం ఉన్నవారికి అమర్చి వారికి చూపు ప్రసాదించవచ్చు అని పేర్కొన్నారు . నేత్రదానం చేద్దాం .. చూపును పంచుదాం ! అని అవగాహన ర్యాలీ ని జడ్పీ సెంటర్ వరకు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ మానుకొండ వీరభద్రం మరియు వాసవి ఐ కేర్ హాస్పిటల్ ఖమ్మం బృందం పాల్గొన్నారు

### విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసనలను విజయవంతం చేయాలి
### – బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపు

ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 30 (భద్రాద్రిన్యూస్ ):–
బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నిస్తూ ఉద్యమిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పువ్వాడ వెల్లడించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, పరిపాలనలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజలను చైతన్యపరిచేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అన్నారు.
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు

## హంగూ ఆర్భాటాలకు దూరం..
## కూలీల గుండెల్లో చోటు సంపాదించిన భట్టి

మధిర ఆర్సి (భద్రాద్రి న్యూస్) ప్రతినిధి:–
హంగూ ఆర్భాటాలకు దూరంగా.. సామాన్య ప్రజలతో మమేకమవుతూ వారి కష్టసుఖాలను తెలుసుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముందుకు సాగారు. ప్రజా ప్రతినిధి అంటే ప్రజలకు అందుబాటులో ఉండాలనే విధానానికి నిదర్శనంగా మధిర నియోజకవర్గ రాయన్నపేట శివార్లలో పంట పొలాల్లో పనిచేస్తున్న మహిళా కూలీలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. పంట పొలాల్లోకి నేరుగా వెళ్లిన భట్టి విక్రమార్క మహిళా కూలీలతో కొద్దిసేపు ముచ్చటించి వారి కుటుంబ పరిస్థితులు, ఉపాధి, రోజువారీ కష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ కుటుంబాలకు అందుతున్నాయా? వాటి ద్వారా ఎంత మేరకు ప్రయోజనం కలుగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళా కూలీలు తమకు అందుతున్న సంక్షేమ పథకాలపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో తమ పిల్లలకు కడుపునిండా అన్నం పెడుతున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకం వల్ల రూపాయి కరెంటు బిల్లు కూడా చెల్లించాల్సిన పరిస్థితి లేదని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం తమ కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని కూలీలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమలాంటి పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.
మహిళా కూలీల మాటలను శ్రద్ధగా విన్న భట్టి విక్రమార్క. ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు. పేదలు, రైతులు, కూలీలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాలకు ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు సమకూర్చుతోందని స్పష్టం చేశారు.
సాధారణంగా రాజకీయ నాయకులు కార్యక్రమాలకే పరిమితమవుతారనే భావనకు భిన్నంగా.. పొలం గట్టుపైకి వెళ్లి శ్రమజీవులతో స్వయంగా మాట్లాడిన భట్టి విక్రమార్క తీరుపై మహిళా కూలీలు హర్షం వ్యక్తం చేశారు. తమ మధ్యకు వచ్చి తమ కష్టాలను అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం ఆత్మీయత తమను ఆకట్టుకుందని తెలిపారు.
పొలం గట్టుపై పలకరింపు.. శ్రమజీవుల మనసుల్లో ముద్ర:
ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ప్రజా ప్రభుత్వానికి, సామాన్యులకు మధ్య దూరాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పిన తీరు అక్కడి శ్రమజీవుల్లో చర్చనీయాంశంగా మారింది.

### కామేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి
### - సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

కామేపల్లి,ఆగస్టు 30 (భద్రాద్రి న్యూస్):–



కామేపల్లి మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ధారావత్ సోమలాల్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రజా ఫిర్యాదులను స్వీకరించి,వాటిని వేగంగా పరిష్కరించేందుకు ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రెవెన్యూ, తాగునీరు,విద్యుత్, పారిశుధ్యం,ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు తమ దరఖాస్తులతో నేరుగా హాజరై అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తారని వారు వెల్లడించారు

## ఉపాధ్యాయ వృత్తికి, వన్నె తెచ్చిన వ్యక్తి దుబాకుల శ్రీనివాస్ యాదవ్

### పదవీ విరమణ అభినందన సభలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, గుజ్జర్లపూడి రాంబాబు షేక్ పతే మహమ్మద్ తోటకూరి శివయ్య

ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 30 (భద్రాద్రిన్యూస్ ):–
30 సంవత్సరాల పాటు ఎంతో క్రమశిక్షణతో, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవడమే కాకుండా సామాజిక కార్యక్రమాలలో కూడా పాలుపంచుకున్న వ్యక్తి దుబాకుల శ్రీనివాస్ యాదవ్ అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్ తోటకూరి శివయ్య పేర్కొన్నారు.
ఆదివారం నాడు గార్లలో దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పదవీ విరమణ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ వ్యక్తిగతంగా తనకు ఎంతో ముఖ్యులని, దుబాకుల టీచర్ గా రాకముందు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం తిరిగి పాలేరు నుండి వాజేడు వెంకటాపురం వరకు తిరిగి గొర్రెల సంఘాలు ఏర్పాటు చేశామని, డిసిసిబి డైరెక్టర్ గా కూడా గతంలో పని చేశారని, ముఖ్యంగా ఆయనకు శత్రువులంటూ ఎవరు లేరని, ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారని కొనియాడారు. ప్రస్తుతం వారు చేసిన పదవికి విరమణ గాని వారు చేయబోయే కార్యక్రమాలకు విశ్రాంతి లేదని. కాకపోతే



ఇన్నాళ్లు గౌరవమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారని, రాబోయే రోజులలో పాత్ర మాత్రమే మారుతుందని మిగతాదంతా సేమ్ టు సేమ్ అని, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని మనసారా ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు అభినందించారు. ఈ సందర్భంగా దుబాకుల శ్రీనివాస్ – సుభాషిణి దంపతులను పుష్పగుచ్ఛం అందించి శాలువ తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య,చంద్రకాని గట్టయ్య, ఐతీ. చంద్రకాని గురు, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లానాయకులు, బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### ఎంపీ వద్దిరాజు తదితర ప్రముఖులతో కలిసి స్వర్గీయ దేవేంద్రనాథ్ కు ఘనంగా నివాళులర్పించారు

ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 30( భద్రాద్రిన్యూస్ ):
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,సంఘం ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు,మాజీ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్ తదితర ప్రముఖులు స్వర్గీయ పొదిల దేవేంద్రనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ప్రముఖ వ్యాపారవేత్త పొదిల రవికుమార్ తండ్రి దేవేంద్రనాథ్ శనివారం ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరమ పదించిన విషయం తెలిసిందే.కాగా, స్వర్గీయ దేవేంద్రనాథ్ అంత్యక్రియలు వారి స్వగ్రామం ముదిగొండ మండలం ఖానాపురంలో ఆదివారం ఉదయం జరిగాయి.ఆయన మృతి వార్త తెలియగానే ఢిల్లీలో ఉన్న ఎంపీ రవిచంద్ర హుటాహుటిన బయలుదేరి ఖానాపురం చేరుకుని దేవేంద్రనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఎంపీ రవిచంద్ర,ఆకుల గాంధీ,పారా నాగేశ్వరరావు తదితర ప్రముఖులు పాల్గొని దేవేంద్రనాథ్ అంతిమయాత్రలో భౌతికకాయాన్ని ఉంచిన పాడె మోసి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి



చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.సంఘం ప్రముఖులు చెరుకూరి శేషగిరిరావు, పసుపులేటి వెంకట్,కాశిని శ్రీనివాసరావు,జి.వి.ఎల్.నర్సింహారావు, జయప్రకాష్,ఆకుల సురేష్,సుంకర చిరంజీవి,నానబాల హరీష్,హారిక,శ్రీదేవి తదితరులు స్వర్గీయ దేవేంద్రనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు,ఆయన కుమారుడు రవికుమార్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా ముగిసిన అండర్--19 జిల్లా స్థాయి చెస్ పోటీలు

ఖమ్మం ప్రతినిధి , ఆగస్టు 30 భద్రాద్రిన్యూస్:
ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్), ఖమ్మం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ మరియు తెలంగాణ చెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్--19 జిల్లా స్థాయి చెస్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి.



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని, తమ ప్రతిభను ఉత్సాహంగా ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో బాలికల విభాగంలో పి. రితు శ్రీ ప్రథమ స్థానాన్ని, యం. నిహారిక ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బాలుర విభాగంలో యస్. రుద్వేద శ్రీహాస్ ప్రథమ స్థానంలో, కె. అరిహంట్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు క్రీడా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, చెస్ క్రీడ విద్యార్థుల్లో ఏకాగ్రత, తార్కిక ఆలోచనా విధానం, నిర్ణయ సామర్థ్యం, వ్యూహాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సముచిత ప్రాధాన్యతనిస్తూ, తమ ప్రతిభను రాష్ట్ర, జాతీయ స్థాయిలో చాటుకోవాలని ఆకాంక్షించారు.
కె. రవీందర్ రెడ్డి విజేతలను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులను క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్, తెలంగాణ చెస్ అసోసియేషన్ ప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు ఇతర సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పోటీల నిర్వహణలో అందరి సమన్వయం, సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.

## గంగాభవాని అమ్మవారి సన్నిధిలో ఘనంగా గంగమ్మ బోనాల పండుగ



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 30 (భద్రాద్రిన్యూస్ ):**
గంగపుత్ర సంఘం, జూబ్లీ పుర–సారధి నగర్ వారి ఆధ్వర్యంలో గంగమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కొనసాగుతున్న ఆనవాయితీ, సంప్రదాయాలను పాటిస్తూ మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన అలంకరించిన బోనాలను ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో బయలుదేరారు. యువకులు, పెద్దలు మేళతాళాలు, డప్పు చప్పుళ్లతో ముందుకు సాగగా, జూబ్లీ పుర--సారధి నగర్ పురవీధుల్లో ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులు లిమున్నేటి నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ శ్రీ గంగాభవాని దేవాలయానికిలి చేరుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం జూబ్లీ పుర–సారధి నగర్ అధ్యక్షులు కన్నం రమేష్, ప్రధాన కార్యదర్శి గోధుమల శ్రీనివాసరావు, కోశాధికారి సోమనబోయిన కుమార్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గంగమ్మ బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండి రైతులకు మేలు జరగాలని, వ్యాపారస్తులకు లాభాలు చేకూరాలనిలి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అదే విధంగా ఎలాంటి ప్రకృతి విపత్తులు, వరదలు సంభవించకుండా ప్రజలను చల్లగా కాపాడాలని, సమస్త జీవకోటికి ఆధారమైన నీరు కొరత లేకుండా చూడాలని గంగాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నీరు ప్రకృతికి, జీవనానికి ఆధారమని, గంగమ్మ తల్లి ఆశీస్సులతో నదులు, చెరువులు, జలవనరులు సమృద్ధిగా ఉండాలని వారు ఆకాంక్షించారు. రైతులు సంతోషంగా ఉండి మంచి దిగుబడులు సాధించాలని, ప్రజలందరికీ జీవనోపాధి, ఆరోగ్యం, సుఖశాంతులు కలగాలని కోరారు. అదేవిధంగా మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. గంగమ్మ బోనాల వంటి పండుగలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. లిజిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణలి మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని కోరారు. గంగమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన గంగపుత్ర సంఘం జూబ్లీ పుర--సారధి నగర్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లినగర అధ్యక్షులు చేతి కృష్ణ, మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, మాజీ కౌన్సిలర్లు వంగాల వెంకట్, సింగం అంజయ్య, నాయకులు గోధుమల ఉపేందర్, కన్నం రాజేందర్, వడ్డెబోయిన బిక్షపతి, నరుగుల ఆనంద్, చేతి శ్రీనివాస్, కన్నం రవీందర్, పూజారి రాజు, సోమనబోయిన సత్యం, అంబటి రఘుబాబు, నరుగుల రవికుమార్, కన్నం నరేందర్, నరుగుల బలరాం శంకర్, కన్నం చంద్రశేఖర్‌లి తదితరులు పాల్గొన్నారు. మహిళలు బోనాలతో, యువత డప్పు చప్పుళ్లతో, పెద్దలు భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జూబ్లీ పుర--సారధి నగర్ ప్రాంతం పండుగ శోభను సంతరించుకుంది. లిలిగంగాభవాని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రకృతి పచ్చగా కళకళలాడాలని భక్తులు ప్రార్థించారు.

## గిరిజన సంప్రదాయాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

### భీక్య తండలో ఘనంగా తీజ్ వేడుకలు



**కారేపల్లి, ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్):**


గిరిజనుల సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రభుత్వాలు ప్రోత్సహించి, వాటి కొనసాగింపునకు సహకరించాలని గిరిజన నాయకుడు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న అన్నారు. ఆదివారం కారేపల్లి మండల పరిధిలోని భీక్య తండ గ్రామంలో తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగిన తీజ్ ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా అజ్మీరా వీరన్న మాట్లాడుతూ.. గిరిజన సమాజానికి ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ గిరిజన సంప్రదాయాలను గ్రామస్థాయిలో ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వస్తున్న పాలకులు గిరిజనుల సమస్యలు, సంప్రదాయాల పరిరక్షణపై మరింత దృష్టి సారించాలని కోరారు. తీజ్ పండుగను తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, చివరి రోజు గ్రామంలో పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. గిరిజన యువతులు తమ సంప్రదాయాలను కొనసాగిస్తూ తీజ్ వేడుకల్లో పాల్గొనడం గిరిజన సంస్కృతి పట్ల వారికున్న అభిమానం, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేస్తూ సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. తీజ్ ముగింపు వేడుకల్లో గ్రామంలోని గిరిజన యువతులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 6న వురిమళ్ల పురస్కారాల పండుగ

**– చిమ్మపూడి శ్రీరావుమూర్తికి ‘భోగోజు సముద్రమ్మ–పురుషోత్తం స్మారక పురస్కారం**
**– అంతర్జాతీయ స్థాయి కథల, కవితల పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం**
**– వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు**

**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 30 (భద్రాద్రిన్యూస్ ):–**
సెప్టెంబర్ 6న వురిమళ్ల ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ పురస్కారాల పండుగ
మహోత్సవం జరుగుతుందని వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాఫకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన కవులకు అందించే ‘భోగోజు సముద్రమ్మ–పురుషోత్తం’
స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత చిమ్మపూడి శ్రీరామమూర్తికి అందించనున్నట్లు వారు తెలిపారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల విజేతలకు, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల విజేతలకు నగదు పురస్కారాలు అందచేయనున్నట్లు తెలిపారు. కథా విజేతలు వీరే కథలలో 5 వేల రూపాయల మొదటి బహుమతిని జగిత్యాలకు చెందిన ఎనుగంటి వేణుగోపాల్ రాసిన ‘డౌన్ సిండ్రోమ్’ కథ, 4 వేల ద్వితీయ బహుమతిని ఇల్లందుకు చెందిన రంగనాథ్ సుదర్శనం రాసిన ‘పిల్లలూ, దేవుడూ చల్లనివారే’ కథ, 3 వేల రూపాయల తృతీయ బహుమతిని ఖమ్మం నగరానికి చెందిన వేణు మరీదు రాసిన ‘తాత–చంటి–ఓ మూడో మనిషి’ కథ గెలుచుకున్నాయని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను ప.గో జిల్లా మాడిశెట్టి శ్రీనివాసరావు రాసిన ‘ఏ వెలుగులకీ ప్రస్థానం’ కథ, ఖమ్మం నగరానికి చెందిన కటుకోజ్వల రమేష్ రాసిన ‘ఎక్కడమ్మా నీవు లేనిది’ కథ, హైదరాబాద్‌కు చెందిన సింహ ప్రసాద్ రాసిన ‘యుగలక్షణం’ కథ, కోదాడకు చెందిన పుప్పాల కృష్ణమూర్తి రాసిన ‘కన్నీటి వేకువ’ కథ గెలుచుకున్నాయని తెలిపారు. కవితలలో 4 వేల మొదటి బహుమతిని బెంగుళూరుకు చెందిన టిఎస్ తివారీ




రాసిన ‘మూలగీతం’ కవిత, 3వేల ద్వితీయ బహుమతిని హైదరాబాద్‌కు చెందిన పివి రమణ కుమార్ రాసిన ‘సరిహద్దులల జ్వాల’ కవిత, 2వేల తృతీయ బహుమతిని ఓంగోలుకు చెందిన శింగరాజు శ్రీనివాసరావు రాసిన ‘తెరచాప’ కవిత గెలుచుకున్నాయని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను హన్మకొండకు చెందిన బిల్లా మహేందర్ రాసిన ‘కిటికీ తెరిచినప్పుడు’ కవిత, ఖమ్మానికి చెందిన కటుకోజ్వల రమేష్ రాసిన ‘డేటా ధూళిలో మనుషులు’ కవిత, మహబూబాబాద్‌కు చెందిన దోమల యాకస్వామి రాసిన ‘ఆకలి గబ్బిలం’ కవిత, కర్నూలుకు చెందిన జె.స్వయంప్రభ రాసిన ‘కాష్టం చేయుకండి’ కవిత, యానంకు చెందిన పెనుమాక రత్నాకర్ రాసిన ‘ప్రాణం ఖరీదు’ కవిత, జగిత్యాలకు చెందిన చిందం రమేష్ రాసిన ‘చలికూడు’ కవిత, కాకినాడకు చెందిన పొత్తూరి సీతా రావురాజు రాసిన ‘నేను మీలా రాలిపోలేను’ కవిత, నిజామాబాద్‌కు చెందిన బి.కళా గోపాల్ రాసిన ‘మహాతలం’ కవిత ఎంపికైనట్లు తెలిపారు. కథలకు ప్రముఖ రచయిత శ్రీకంఠస్ఫూర్తి, కవితలకు డాక్టర్ టి.రంగస్వామి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించినట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రముఖ కవయిత్రి, మయూఖ, తరుణి పత్రికా సంపాదకురాలు కొండపల్లి నిహారిణీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రొఫెసర్ బ్రహ్మనంద రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు హాజరై పురస్కారాల ప్రదానోత్సవ సభను విజయువంతం చేయాలని వారు కోరారు.

## అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి కుమారుడి వివాహ వేడుకలకు హాజరైన సర్పంచులు



**కారేపల్లి, ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్ ):**
పొలంపల్లి అంగన్వాడీ టీచర్ జబ్బ వెంకటలక్ష్మి కుమారుడు కళ్యాణ్ వివాహ వేడుకలకు పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు.
వివాహ కార్యక్రమంలో పొలంపల్లి సర్పంచ్ ధారావత్ హేమలత బాలాజీ, రేగులగూడెం సర్పంచ్ ముత్తి వీరస్వామి, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, ఈసం అరుణ, అల్లం వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సర్వన్, వార్డు సభ్యులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ కార్యదర్శులు కుమార్, రవికుమార్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు భద్రమ్మ, పెద్దలయ్య, బి.బద్రు, దేవుల, ఎర్రోడు నాగేశ్వరరావు, రాజు, రాందాస్, మునిరామ్, కళ్యాణ్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తుల సమక్షంలో వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

భద్రాద్రి న్యూస్
సోమవారం 31, ఆగస్టు, 2026

# ముగిసిన 45వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు





### బాలుర విభాగంలో వరంగల్.. బాలికల విభాగంలో మెదక్‌కు ప్రథమ స్థానం

**మెదక్ ఆగస్టు 30 (భద్రాద్రిన్యూస్) :**
మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీలోని శ్రీ వాణి విద్యా నికేతన్ పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న 45వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. పోటీల ముగింపు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు కాటూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ పి.వి. రమణ ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి టీపీసీసీ శేర్లింగంపల్లి ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్, శేర్లింగంపల్లి మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరువు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సతీమణి సుధారాణి, తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో భారత్ మరిన్ని పతకాలు సాధించేందుకు క్రీడాకారులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

గెలుపు ఓటములు సహజమేనని, ఓడిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో సాధన చేసి విజయాన్ని అందుకోవాలని సూచించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఇండియన్ రైల్వేస్‌లో 2 శాతం ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, క్రీడాకారులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని తెలిపారు.

**ఫలితాలు ఇలా..**

బాలుర విభాగం:ప్రథమ స్థానం -- వరంగల్,ద్వితీయ స్థానం -- కరీంనగర,తృతీయ స్థానం -- మెదక్ ,నాలుగో స్థానం -- ఆదిలాబాద్

బాలికల విభాగం:
ప్రథమ స్థానం -- మెదక్,ద్వితీయ స్థానం -- వరంగల్ ,తృతీయ స్థానం -- ఆదిలాబాద్,నాలుగో స్థానం -- నిజామాబాద్ విజేత జట్లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ట్రోఫీలు అందజేశారు.

**గెలుపు ఓటమి సహజం: వి.వి. రమణ**



ఆటల పోటీల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు ఓటమితో నిరుత్సాహపడకుండా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వి.వి. రమణ అన్నారు. మూడు రోజులుగా నిర్వహించిన ఈ పోటీలు దేశవ్యాప్తంగా క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించాయని, ఈ పోటీలను మినీ నేషనల్ స్థాయిలో నిర్వహించారని తెలిపారు.



పోటీలను విజయవంతంగా నిర్వహించిన మెదక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కాటూరి శ్రీనివాసరావు, కార్యదర్శి పి.వి. రమణలను ఆయన అభినందించారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో జట్లను ఎంపిక చేసి, అక్టోబర్‌లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని భిలాయ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు వెల్లడించారు.

వివిధ జిల్లాల నుంచి హాజరైన అధ్యక్షులు, కార్యదర్శులు, పీఈటీలు, కోచ్‌లు, మేనేజర్లు, రిఫరీలను వి.వి. రమణ అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్టార్ ఆఫ్ ఇండియా రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ దుర్గయ్య, జాయింట్ సెక్రెటరీ పి.ఎం. కమల్ కుమార్, బి. శ్యామ్, ఈసీ సభ్యులు సారధిరావు, స్టేట్ కమిటీ చైర్మన్ వీరభద్రరావు, రామకృష్ణారావు, బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ సొసైటీ సభ్యులు బాలయ్య, రెహమాన్, నీలకంఠం, శ్రీ వాణి విద్యానికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సుమలత, ఎం.ఎల్.ఎన్. రెడ్డి, భీమ్ రెడ్డి సీనియర్ సిటిజన్ కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పది జిల్లాల నుంచి వచ్చిన టీం మేనేజర్లు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, రిఫరీలు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో క్రీడా ప్రాంగణం మూడు రోజుల పాటు సందడిగా మారింది.

## బాసిత్ నగర్ లో అధ్వానంగా మారిన ప్రధాన రహదారి

**– సిపిఎం పార్టీ మండల కన్వీనర్ బాధాత్ శీను డిమాండ్**

**కామేపల్లి,ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్):**
కామేపల్లి మండల పరిధిలోని బాసిత్ నగర్ గ్రామపంచాయతీ నడిబొడ్డున ఉన్న ప్రధాన రహదారి పొలం మడిని మార్చినట్టు తలపిస్తూ తీవ్ర అధ్వానంగా తయారైందని, గ్రామ ప్రజలు అగ్రోషానికి గురి అవుతున్నారు ఇక్కడ మండల అధికారులు గ్రామ సర్పంచ్.ఉన్నట్టా లేనట్టా గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న ప్రధాన రహదారి కంటికి కనిపించడం లేదా.మండల పంచాయతీ అధికారి పరివేక్షణ ఎక్కడ.అలాగే గ్రామ సెక్రటరీ ఉన్నాడా. బాసిత్ నగర్ గ్రామానికి ఇంకైనా పట్టించుకోండి మహాప్రభు అని ప్రజలు వాపోతున్నారు. ఇంకనైనా జిల్లా మండల అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని సీపీఎం మండల కమిటీ కన్వీనర్ బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రహదారి అంతా బురదమయంగా మారిపోవడంతో గ్రామ ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించలేక తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి,పాలక మండలి ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రహదారి పునర్నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బాదావత్ శ్రీను హెచ్చరించారు. ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ విజ్ఞప్తి చేశారు.

## సీతారామ నిర్వాసితుల సమరశంఖం

**– రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ 25 లక్షలు ఇవ్వాల్సిందే**

**– కామేపల్లిలో గర్జించిన భూ రైతులు**

**కామేపల్లి,ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్):–**
సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల భూములు కోల్పోయిన రైతాంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ 25 లక్షల చొప్పున



నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం,తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం లోని కామేపల్లి మండల కేంద్రంలో రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బాధితులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. డిమాండ్లతో కూడిన బ్యానర్లు పట్టుకుని ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి కృష్ణ.బాదావత శ్రీను నాయక్ మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం ప్రకటించిన పాత పరిహారం అవార్డు ఎంత మాత్రం సమంజసంగా లేదన్నారు.వెంటనే ఆ పాత అవార్డును రద్దు చేసి,పెరిగిన ధరలకు అనుగుణంగా ఎకరాకు రూ 25 లక్షల పరిహారం ప్రకటించాలని కోరారు.నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందేంత వరకు తమ పోరాటం ఆగదని, రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు బాధితులు,రైతు సంఘాల ప్రతినిధులు,స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తండాలో మిషన్ వాక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

**గ్రామీణులకు ఉచితంగా కంటి పరీక్షలు.. రైతులకు కంటి రక్షణపై అవగాహన**



**కారేపల్లి , ఆగస్టు 30 (భద్రాద్రి న్యూస్ ):**
మిషన్ వాక్ ఆధ్వర్యంలో కొత్త తండా గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతంగా జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించారు. ఈ సందర్భంగా ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ రఘురాం బాదావత్ గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సలహాలు అందించడంతో పాటు, కంటి అద్దాల వినియోగంపై పలు సూచనలు చేశారు. కంటి చూపును కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కంటి ఆరోగ్యంపై పాటించాల్సిన నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పురుగుమందుల పిచికారీలో జాగ్రత్తలు తప్పనిసరి వ్యవసాయ పనుల్లో రైతులు పంటలపై పురుగుమందులు, ఇతర రసాయన మందులు పిచికారీ చేసే సమయంలో కళ్లకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని డాక్టర్ రఘురాం బాదావత్ తెలిపారు. పిచికారీ సమయంలో తప్పనిసరిగా రక్షణ కళ్లద్దాలు ధరించాలని సూచించారు. పురుగుమందులు కళ్లలో పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కళ్లకు ఏదైనా ఇబ్బంది కలిగితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న మిషన్ వాక్ సేవా కార్యక్రమాలను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మిషన్ వాక్ బృందం సభ్యులు సతీశ్, చక్రి, కిశోర్, నరేష్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు. గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిన ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని పలువురు కోరారు.

## బిజెపి కేంద్రం ప్రభుత్వం విఫల విధానాలతోనే పెరిగిన ధరల భారం

### కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధిక ధరల భారం తో పేదల నడ్డి ఇరుస్తున్న వైనం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు

**కామేపల్లి,ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్):**



దేశంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతూ సామాన్య ప్రజల నడ్డి ఈడుస్తూ జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని, దీనికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన కారణమని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిరోజూ మార్కెట్లో పప్పులు,వంట నూనెలు, కూరగాయలు, చక్కెర వంటి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో మధ్యతరగతి,పేద ప్రజల కుటుంబాలపై కోలుకోలేని ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.సంపాదన పెరగక,ఉన్న ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోలేక సామాన్యుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలిపారు.

**'అచ్చే దిన్' మాటలు కేవలం కాగితాలకే పరిమితం**

అధికారంలోకి వస్తే 'అచ్చే దిన్'(మంచి రోజులు) తెస్తామని దేశ ప్రజలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం,నేడు నిత్యావసర ధరలను పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ, సామాన్య ప్రజల కష్టాలను పట్టించుకోకపోవడం బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ.వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైన కేంద్ర విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

**తక్షణమే నిత్యావసర ధరలను అదుపులోకి తేవాలి**

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెరిగిన నిత్యావసర ధరలను అదుపులోకి తీసుకురావాలని, సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని, సామాన్యుడి గొంతుకగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుడిని పరామర్శించిన సర్పంచ్

**కామేపల్లి,ఆగస్టు30 (భద్రాద్రి న్యూస్):-**



రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన బాధితుడిని కలిసిన.కెప్టెన్ బంజారా గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ వారి కుటుంబ సభ్యులను కలిసి తన ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. మండలంలోని కెప్టెన్ బంజారా గ్రామానికి చెందిన బ్రహ్మచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆసుపత్రిలో కొన్ని రోజులు చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బ్రహ్మచారిని గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ పరామర్శించారు.దఆయన నివాసానికి వెళ్లిన సర్పంచ్, బ్రహ్మచారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిగా ఆరోగ్యం కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సర్పంచ్ అచ్చమ్మ, తనకు సాధ్యమైనంత వరకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే తన మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## మంచినీటి సమస్యకు తక్షణ పరిష్కారం

### ప్రజా సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారే

**భద్రాద్రి న్యూస్ -- దమ్మపేట, ఆగస్టు 30:**



దమ్మపేట మండలం మొద్దులగూడెం ఎస్సీ కాలనీలో గత రెండు రోజులుగా నెలకొన్న తాగునీటి ఎద్దడిపై అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే స్పందించారు. తాగునీటి సమస్యతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తక్షణమే స్పందించి కాలనీకి కొత్త బోర్వెల్ మంజూరు చేయించారు. అనంతరం బోర్ వేయించడంతో కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. ప్రజలకు ఎదురయ్యే సమస్యలు చిన్నవైనా, పెద్దవైనా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు మొద్దులగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

## 1/70 చట్ట సవరణను అడ్డుకోవాలి

### ఆదివాసీ, పేద రైతుల భూముల పరిరక్షణకు ఐక్య పోరాటాలు చేపట్టాలి

### ఏ ఐ కేఎంఎస్ రాష్ట్ర మహాసభలకు గుండాల నుంచి 20 మంది ప్రతినిధులు

**గుండాల, ఆగస్టు 30 భద్రాద్రిన్యూస్:** అఖిలభారత రైతుకూలీ సంఘం గుండాల మండల కార్యవర్గ సమావేశం పాయం ఎల్లయ్య అధ్యక్షతన ఆదివారం గుండాలలో జరిగింది. సమావేశంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి, ఎఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ మూతి సత్యం, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు పాల్గొని ప్రసంగించారు. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాలలో నిర్వహించనున్న ఏ ఐ కేఎంఎస్ రాష్ట్ర మహాసభలకు గుండాల మండలం నుంచి 20 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల చట్టబద్ధ, సాంప్రదాయ హక్కులను పాలకవర్గాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. 1/70 చట్టాన్ని సవరించి ఆదివాసీలు, గిరిజనులతో పాటు ఎస్సీ, బీసీ పేద రైతుల భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నాలను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.గుండాల మండలంలో కరువు పరిస్థితులను శాశ్వతంగా నివారించేందుకు దేవలగూడెం పెల్లివాగు ప్రాజెక్టును నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల నీటిని పాత ప్రణాళిక ప్రకారం దేవలగూడెం వరకు తీసుకువచ్చి చెరువులు, కుంటలను నింపాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం లాలయ్య, బచ్చలి సారయ్యతో పాటు ఆరెం నరేష్, ఈసం మంగయ్య, సూర్యనారాయణ, కల్తీ మల్లయ్య తదితర 15 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సాతానిగూడెం, గ్రామాల్లో వైభవంగా ముత్యాలమ్మ తల్లి పూజలు

**కామేపల్లి,ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్):-**



కామేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ జరిగాయి. అదేవిధంగా కామేపల్లి, సాతానిగూడెం గ్రామాల్లో ఉదయాన్నే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.తెల్లవారు జామునే మహిళలు సాంప్రదాయబద్ధంగా జల బిందెలతో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాలతో సిద్ధం చేసిన బోనాలను తలపై ఎత్తుకుని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. వానలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.తమ కుటుంబాలను, పిల్లాపాపలను, పాడిపశువులను ఎలాంటి రోగాలు రాకుండా చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే తల్లిగా ముత్యాలమ్మకు గ్రామీణ ప్రాంతాల్లో విశేష ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాతానిగూడెం గ్రామం పంచాయతీ సర్పంచ్ భూక్య రెడ్యా, సాతానిగూడెం ఉప సర్పంచ్తో పాటు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తి వీరబాబు గ్రామ పెద్దలు దుద్దుకూరు నాగేశ్వరరావు, ఎల్లంకి నవీన్,కదారి చంద్రయ్య, దుద్దుకూరి భాస్కరరావు, సంద్ర వెంకటయ్య పెద్ద సంఖ్యలో ప్రజలు గ్రామస్తులు, మహిళలు మా ఇంటి ఆడపడుచులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆర్చరీ పోటీలు

### .బాయ్స్ అండ్ గర్ల్స్ జిల్లా స్థాయి సెలక్షన్స్



**వైరా, ఆగస్టు 30, (భద్రాద్రి న్యూస్ )**

వైరా నియోజకవర్గ పట్టణ పరిధి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాయ్స్ అండ్ గర్ల్స్ జిల్లా స్థాయి సెలక్షన్స్ కమ్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఆర్చరీ కార్యదర్శి పుట్టా శంకరయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి వైరా ఏసిపి సాదుల సారంగపాణి ప్రత్యేక మార్గదర్శకత్వం వహించారు. ఈ పోటీలను వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైరా ఎస్సై పుష్పాల రామారావు, లయన్స్ జిల్లా గవర్నర్ కాపా మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి, క్రమశిక్షణకు, దృఢ సంకల్పంగా, క్రమశిక్షణకు, ఎంతో తోడ్పడతాయని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెరవాలని ఆకాంక్షించారు. ఈ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 60 మంది విద్యార్థి, విద్యార్థినీలు, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ అభయం మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షల బీమా ధీమా

**కామేపల్లి,ఆగస్టు 30(భద్రాద్రి న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళల భద్రత కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ ప్రమాద బీమా పథకం పేద కుటుంబానికి కొండంత అండగా నిలిచింది.ఇటీవల ప్రమాదవశాత్తు దుర్మరణం చెందిన మహాలక్ష్మి పొదుపు సంఘం సభ్యురాలు బత్తుల శారద కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం అందించేందుకు సంబంధించి దరఖాస్తు వెరిఫికేషన్ వేగవంతంగా జరిగి పూర్తయింది.స్థానిక స్వర్ణభారతి గ్రామైక్య సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్ఎం రవీందర్ మండల సమైక్య సభ్యురాలు శ్రీనిధి మేనేజర్ సైదేశ్వరరావు కామేపల్లి ఏపిఎం వెంకట్రావు.క్లెయిమ్ పత్రాలను పరిశీలించారు. బాధిత కుటుంబానికి బీమా పరిహారం త్వరితగతిన అందే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి భీమా నిధులను మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిసి పుష్పకుమారి సుజాత.మహాలక్ష్మి గ్రూప్ సభ్యులు లబ్ధిదారులు బత్తుల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఊకె శిరీష మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

**గుండాల, ఆగస్టు 30 (భద్రాద్రిన్యూస్ ):**

ఆదివాసీ బిడ్డ, నర్సు ఊకె శిరీష అనుమానాస్పద మృతిపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గుండాల మండల బీఆర్ఎస్ నాయకుడు గడ్డం వీరన్న డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిరీష మృతికి కారకులు ఎవరైనా, ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. సేవా వృత్తిలో ఉన్న గిరిజన యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో నైట్ డ్యూటీలు నిర్వహించే మహిళా ఉద్యోగులు, నర్సులకు ప్రత్యేక రక్షణ, భద్రతా ఏర్పాట్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కేసుపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం వేగంగా స్పందించి దర్యాప్తును పూర్తి చేసి బాధిత కుటుంబానికి సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు గడ్డం వీరన్న తెలిపారు.